జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
గురువారం 10 అక్టోబర్ 2024



**ఖమ్మం**

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఉంది ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ దుస్థితి. భౌగోళికంగా రైతులకు అనుగుణంగా, జాతీయ రహదారుల కూడలిగా, కావాల్సిన కోల్డ్ స్టోరేజీలు, జిన్నింగ్ మిల్లులు ఇలా అనేక రకాల వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ ఆది నుంచి మార్కెట్ ఏర్పాటుకు ఏదో రూపంలో అడ్డంకులు వస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం ఖమ్మం జిల్లా మార్కెటింగ్ శాఖ పరిధిలో ఎనిమిది వ్యవసాయ మార్కెట్లు అందుబాటులో ఉన్నాయి. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 2018లో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నుంచి విడిపోయింది. ఖమ్మం మార్కెట్‌లోని ఉద్యోగుల విభజనతోపాటు నిల్వ ఉన్న ఆదాయం సైతం విభజన జరిగింది. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాలతోపాటు కూసుమంచి పరిధిలోని కొన్ని గ్రామాలను మద్దులపల్లి మార్కెట్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఆరేండ్ల క్రితమే మద్దులపల్లి రెవెన్యూ పరిధిలో ఎన్నెస్పీ కాల్వ పక్కన సుమారు 24 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మార్కెట్ నిర్మాణం కోసం కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం 2022లో నాటి సర్కార్ మార్కెట్ నిర్మాణం నిమిత్తం రూ.19 కోట్ల నిధులను మంజూరు చేయడంతో కొద్ది రోజుల్లోనే శంకుస్థాపన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. దీంతో ఏడాదిలోపే నూతన మార్కెట్ అందుబాటులోకి వస్తుందని రైతులు ఆశపడ్డారు. అయితే ఏడాది తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.. ఏమి జరిగిందో తెలియదు కానీ నిర్మాణ పనులకు బ్రేక్ పడింది. దీంతో దాదాపు ఏడాదిగా పిల్లర్లు, అసంపూర్తి నిర్మాణాలు మాత్రమే అక్కడ దర్శనమిస్తున్నాయి. మద్దులపల్లి మార్కెట్‌కు భవన నిర్మాణాలు లేకపోయినప్పటికీ ప్రత్యామ్నాయ వనరుల ద్వారా మంచి ఆదాయం సాధిస్తుండడం విశేషం. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ నిర్దేశించిన లక్ష్యాలను కొన్నేళ్లుగా ఛేదిస్తూ వస్తున్నది. ప్రస్తుతం మార్కెట్ పరిధిలో ఉన్న ఒకే ఒక చెక్‌పోస్టు, జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లుల దగ్గర జరిగే క్రయవిక్రయాలు, ప్రైవేట్ ఖరీదుదారుల ద్వారా వచ్చే సెస్ తదితర వనరుల ద్వారా ఆదాయం వస్తున్నది. యార్డులో క్రయవిక్రయాలు లేకపోయినప్పటికీ

- మిగతా3లో

# ఏఎంసీకి మోక్షం కలిగేనా ?



ఏడాదికాలంగా నిలిచిపోయిన మార్కెట్ నిర్మాణం

ఆరేండ్లు గడిచినా దక్కని హోదా

ఖమ్మం ఏఎంసీ ఖాతాలోకే కోల్డ్ స్టోరేజీల ఆదాయం

నేడు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

సమస్యలకు మంత్రులు పరిష్కారం చూపేనా?

# నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**20వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**ఖమ్మం**

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పది కాలాలపాటు మన్నికగా ఉండే విధంగా నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మారెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని 20వ డివిజన్ సాయి నగర్‌లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. అలాగే నగరంలో పెద్ద ఎత్తున చెట్లు పెంచి పచ్చదనం కనిపించేలా చేయాలని, నూతనంగా నిర్మించే రోడ్ల వెంట కూడా మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 20వ డివిజన్ కార్పొరేటర్ బి.ప్రశాంతలక్ష్మి, కార్పొరేటర్ కమర్తపు మురళి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించే విధంగా ఐసిడిఎస్ బతుకమ్మ వేడుకలు







ఏసిడిపిఓ రత్తమ్మ

కల్లూరు అక్టోబర్ 09(ప్రజా జ్యోతి) : చైల్డ్ హెల్ప్ లైన్ పై యుక్త వయసు బాలికలకు,మహిళలకు అవగాహన కల్పించే విధంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు రూపొందించామని ఏసిడిపిఓ రత్తమ్మ అన్నారు.కల్లూరు మండల పరిధిలోని లోకవరం 1,3 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రత్తమ్మ మాట్లాడుతూ పిల్లలకు,బాలికలకు,మహిళలకు సమస్యలు వచ్చినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని సూచించారు.మన సంస్కృతి,సాంప్రదాయాలను పాటిస్తూ చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించే విధంగా అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మి,రుక్మిణి తల్లుల సహాయముతో అలంకరించిన బతుకమ్మలతో అందరినీ ఆకట్టుకునే విధంగా వినూత్న రీతిలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా రేఖ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి పూజల్లో పాల్గొన్న మట్టా..



సత్తుపల్లి అక్టోబర్9 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరుపుకునే దసరా పండుగ ఉత్సవాల్లో భాగంగా జె.వి.ఆర్ ఓ సి సింగరేణి లో దేవీ నవరాత్రుల సంబరాలను బుధవారం జరుపుకుంటున్నారు. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సింగరేణి నాయకులు ఆయనను ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృత పండుగకు నిదర్శమని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఈ పండుగను జరుపుతున్నారని, అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పండుగ జరుపుకోవడం వలన అందరికీ శుభం కలిగి సంతోషంగా ఉండాలని కోరినారు.అనంతరం ఆయన ప్రత్యేక పూజలు పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు సింగరేణి కార్మిక నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, సింగరేణి పిఓ ప్రహ్లాద, రజాక్, దొడ్డ శ్రీనివాసరావు పానేం శ్రీనివాసరావు, నరుకుల్ల అప్పారావు, ఉడకనేని అప్పారావు ఐఎన్టియుసి నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# జీళ్ల చెరువు గ్రామంలో మహా అన్నదానం.





## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు అక్టోబర్09 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శ్రీరామ భజన భక్త మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ .మాదాసు ఉపేందర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ బిం రెడ్డిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అన్నదాన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విగ్రహ కమిటీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ , ఐతగానీ నాగేశ్వరావు ,ముద్రబోయిన సత్యనారాయణ, తమ్మరబోయిన రామారావు , ముద్రబోయిన ఉపేందర్ రావు , కుమ్మరుకుంట్ల రాముర్తి , కుమ్మరికుంట్ల గురవయ్య ,తమ్మారబోయిన నారాయణ ,పర్వతాల వినయ్ , ఆత్మకూరి ఉదయ్ ,మల్కలపల్లి రామూర్తి , అంబాలా లింగయ్య ,అయితగాని రామ్ గోపాల్ ,అయితగాని రంగయ్య వార్డు మెంబర్, కత్తి వెంకన్న , గోపే సింహాద్రి , అయితగాని ప్రభాకర్ , ఐతగాని సురేష్,బెజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మట్టా దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు..



## లక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి..

తల్లాడ, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):తల్లాడ పట్టణంలో పెట్రోల్ బంక్ కార్యక్రమానికి ఆహ్వానించిన వెంటనే హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కు తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యేగా డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ గెలవాలని తాను ఎన్నికల సమయంలోనే పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను పిలిచిన వెంటనే కార్యక్రమానికి హాజరైన దయానంద్ కు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన లబ్ధిదారులకు గ్రామంలో అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంక్ యాజమాన్యం వేమిరెడ్డి దైతా రామిరెడ్డి, గోదుగునూరి లక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవీందర్ రెడ్డి, పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం..

## బహుజన సేవా సమితి పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్..



తల్లాడ, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్): సమాజంలో వెనుకబడిన వర్గాలకు చేయూతనందించి వారిని ఆదుకోవడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. బుధవారం ఏపీ సెక్రటేరియట్ లో బహుజన సేవా సమితి నాలుగవ వార్షికోత్సవ పోస్టర్లను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. గత మూడు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరం అన్నదాన కార్యక్రమాలతో పాటు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు దుస్తుల పంపిణీ, పేదలను ఆర్థికంగా ఆదుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీయట్ ప్రముఖులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే నిరసన ర్యాలీలో పాల్గొన్న దంతనపల్లి కృష్ణార్జున్ రావు..



తల్లాడ, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు బుధవారం ఖమ్మం పట్టణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ పినపాక గ్రామానికి చెందిన నాయకులు దంతనపల్లి కృష్ణార్జునరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన నిరసన ర్యాలీలో ఆయన నాయకులతో కలిసి తన మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేయాలని కోరారు. మాదిగలు రాష్ట్రంలో అధిక శాతం ఉన్నారని, మాదిగ, మాదిగల ఉపకలాలకు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ తప్పనిసరి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువూరు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మార్వో, ఎంపీడీవో.





కారేపల్లి,అక్టోబర్ 09, ప్రజాజ్యోతి: : సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ అమ్మవారి జాతర ఈనెల 12వ తారీకు శనివారం విజయదశమి రోజు ప్రారంభమై ఐదు రోజులపాటు నిర్విరామంగా కొనసాగనున్న నేపథ్యంలో జాతర ఏర్పాట్లను మండల తాసిల్దార్ సంపత్ కుమార్,ఎంపీడీవో సురేందర్ లు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పరస పట్టాభి రామారావు ఎంపీడీవో, ఎమ్మార్వోలకు శాలు వాకప్పి ఘనంగా సన్మానించారు.జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో వేణుగోపాలచార్యులతో మాట్లాడి,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.జాతర నిర్వహణలో జరుగుతున్న పనులపై ఆరాతీసి సంతోషాన్ని వ్యక్తపరిచారు.కాగా అమ్మవారు సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా సరస్వతి దేవి పూజలు నిర్వహించి విద్యార్థులకు విద్యాబుద్ధుల కొరకు ప్రత్యేక పూజలు చేశారు. గోమాత పూజలు నిర్వహించి,ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పగడాల మోహన్ కృష్ణ, పరస సాయికుమార్, పురోహితులు కొత్తలంక కైలాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బతుకమ్మ పండుగ వేడుక





పెనుబల్లి, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నపూర్ణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక, బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం రెవెన్యూ అధికారి గంటా ప్రతాప్, మహిళా ఉద్యోగులు, ఏపీవో, ఈజీఎస్, ఐసిడిఎస్ అధికారులు మరియు మహిళా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈనెల 20న పిండిప్రోలు లో జరిగే మహాసభను జయప్రదం చేయండి.







### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్

### గ్రామ శాఖలే పార్టీకి పట్టుకొమ్మలు.

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్.

పాలేరు అక్టోబర్ 9 ప్రజా జ్యోతి : ఈనెల 20వ తారీకున పిండిప్రోలు గ్రామంలో జరిగే సిపిఎం తిరుమలాయపాలెం మండల 9వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల%శీ% లో నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ కార్యదర్శి తో జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ సిపిఎం ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా పార్టీ మహాసభలను నిర్వహిస్తారని, దానిలో భాగంగా గ్రామం మండలం జిల్లా రాష్ట్రం ఆలిండియా మహాసభలను నిర్వహించాలని ఆయన అన్నారు.ఇప్పటికే తిరుమలాయపాలెం మండలంలో 24 గ్రామ శాఖలు ఉండగా 24 మహాసభలు పూర్తి చేసుకొని ఈనెల 20వ తారీకున మండల మహాసభలకు వెళ్తున్నట్లు అనే సందర్భంగా తెలియజేశారు. ఈ మండల మహాసభలు అత్యంత ఉత్సాభరితంగా జరుగుతాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ పార్టీకి గ్రామ శాఖలో పట్టుకొమ్మలని, గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శాఖా కార్యదర్శులు ముందుండి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండల మహాసభ సందర్భంగా పిండిప్రోలు గ్రామంలో యువకులతోని కవాతు ఉంటుందని, అలాగే భారీ ర్యాలీ ఉంటుందని, ప్రారంభ సభ కూడా ఉంటుందని వీటిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు వేగినాటి వెంకట్రావు, బింగి రమేష్, అంగిరేకుల నరసయ్య, పద్మనాభల సుధాకర్, వర్షపొంగ వీరన్న, దాసరి మహేందర్, దిండు మంగపతి,కొలిచలం స్వామి, నెరసుల వెంకటేష్, దొడ్డ లింగస్వామి, కొత్తపల్లి వెంకన్న,గుగులో అలీయా,గూగులోతు బాలు, పో ట్ల వాసయ్య, సోమనబోయిన అంజయ్య, రావుల విజయపాల్ రెడ్డి, వేగినాటి మంగతాయారు, కోట ఉపేందర్ రెడ్డి, ప్రభాకర్, నాగయ్య, పల్లి రమేష్,ఉపేందర్, బాలస్వామి, తంగల రమేష్, గుణమాల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని ప్రపంచాన్ని కోరుకున్న విశ్వ మానవుడు చేగువేరా

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి: షేక్ బషీరుద్దీన్**

**ప్రపంచ యూత్ ఐకాన్ చేగువేరా ఆశయాల కోసం ఉద్యమిద్దాం**

**డివైఎఫ్ఐ మండల కార్యదర్శి: దాసరి మహేందర్**

పాలేరు అక్టోబర్ 09 ప్రజా జ్యోతి : పేదరికం లేని ప్రపంచాన్ని కోరుకున్న విశ్వ మానవుడు చేగువేరా అని ఆయన ఆశయాలను ముందు తీసుకెళ్లేందుకు యువతను బిగించాలి అని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ యువతకు పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం గజ్జల వెంకటయ్య భవనంలో చేగువేరా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దిండు మంగపతి అధ్యక్షుడు జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కేవలం 39 సంవత్సరాల వయసులో ఈ ప్రపంచంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, దానికి కారణమైన పెట్టుబదారి సమాజం సామ్రాజ్యవాదం నశించాలని పోరాటం చేసి అమరుడైన గొప్ప విప్లవ కాలు చేగువేరా అని ఆయన అన్నారు. ప్రపంచ యూత్ ఐకాన్ గా చేగువేరా ఉన్నారని, ఈ ప్రపంచంలో ఎవరికి ఇల్లంతా



పేరు ప్రఖ్యాతలు చేగువేరాకు రావడానికి కారణం ఆయన త్యాగమనని ఆయన అన్నారు. అట్లాంటి వీరుడి చరిత్రను నేటి యువత చదువుకొని ప్రజా ఉద్యమాలలో ముందుండాలని అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దాసరి మహేందర్ మాట్లాడుతూ చేగువేరా స్ఫూర్తితో యువత ఉద్యమించాలని, నిరుద్యోగం పేదరికం ఆకలి చావుల పైన పోరాటాలు చేయాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శీను, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, బింగి రమేష్, వేగినాటి వెంకట్రావు, డివైఎఫ్ఐ నాయకులు కోట ఉపేందర్ రెడ్డి, నిరసన వెంకటేష్, స్వామి, వెంకన్న, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



కారేపల్లి,అక్టోబర్ 09, ప్రజా జ్యోతి:సింగరేణి మండల పరి ధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ అమ్మ వారి దేవాలయంలో, కారేపల్లి శివాలయం, పెద్దమ్మతల్లి దేవాల యం,రామలింగాపురంలో ఏర్పా టు చేసిన దుర్గామాత మండపంల వద్ద బుధవారం సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది.ప్రముఖ పురోహితులు కొత్తలంక కైలాస శర్మ, నాగ వెంకట సాయి శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసి సరస్వతీ పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు,మహిళలు,విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న పొంగులేటి సతీమణి... మాధురి,మట్టా.







సత్తుపల్లి అక్టోబర్9 ప్రజా జ్యోతి. : సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక అయిన, బతుకమ్మ సంబరాలు ఘనంగా సత్తుపల్లి పట్టణంలో నిర్వహిస్తుంటే మంగళవారం రాత్రి తెలంగాణ రెవిన్యూ శాఖ, సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లు బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు. ముందుగా బైపాస్ రోడ్లో ఏర్పాటు చేసిన బతుకమ్మను వీక్షించి, ఆటలు పాటలు తోటి ఆనందించారు. అదేవిధంగా కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మను పరిశీలించి,అనంతరం సాయిబాబా గుడిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతిని,రాబోయే తరానికి అందించటం గొప్ప వరమని, భక్తులంతా ఒకచోటకుడి, అందరూ అమ్మవారిని ఏర్పాటు చేసి, భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించటం, ఎంతో భాగ్యమని అన్నారు. ప్రతి ఒక్కరిపై అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించి అభివృద్ధి చెందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మందపాటి ముత్తారెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కమల్ పాషా, మౌలాలి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, యూనిస్, కొప్పుల నరేందర్ రెడ్డి, దేశ్ రెడ్డి వెంకట్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, భీమిరెడ్డి కేశవరెడ్డి ,రఫీ, గాదే చెన్నారావు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



పెనుబల్లి, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని వియం బం జర గ్రామం హనుమాన్ నగర్ కొప్పుల గోవిందరావు కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద దుర్గాదేవి అమ్మవారి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భ ంగా బుధవారం సరస్వతి దేవి అలంకా రంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి ంది. ప్రముఖ పురోహితులు శ్రీరంగం నర సింహ చార్యులు శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసి సరస్వతీ పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థుల నియామక పత్రాలు

**సమావేశానికి బయలుదేరిన అభ్యర్థులు**

**బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ పి, రాంబాబు**

**జగిత్యాల :** హైదరాబాదు లోని ఎల్ బి స్టేడియం లో బుధవారం జరుగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశానికి జగిత్యాల జిల్లా లో నూతనంగా ఎన్నికైన 269 మంది అభ్యర్థులను డి,ఎస్సీ- 2024 అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్ లను తీసుకునేందుకు 7 ఆర్టీసీ బస్సులను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు...ఒక్కొక్క బస్ లో విద్యాశాఖ నుండి ఇద్దరు మండల విద్యాధికారులు ఒక లైసన్ అధికారులు ఒక పోలీసు,మరియు వైద్య శాఖ నుండి ఒక అధికారిని బస్సులను వారి వెంట పంపించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.. ఈ సంధర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాధి కారి జగన్ మోహన్ రెడ్డి,ఏవో, బి డబ్ల్యు ఓ అధికారులు,నరేష్,బిసి,ఎస్సీ, అధికారులు, సాయిబాబా, రాజు కుమార్, మైనార్టీ అధికారి, చిత్రు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలు వై. రవీందర్ యాదవ్, మురళీకృష్ణ యాదవ్ల హౌస్ అరెస్ట్

**కొడంగల్ ఫార్మా ఆందోళన నేపథ్యంలో ముందస్తుగా అరెస్ట్ చేసిన కేశంపేట పోలీసులు**

**వికారాబాద్ :** బీఆర్ఎస్ యువ నాయకులు, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్, వై. మురళీ కృష్ణ యాదవ్ లను బుధవారం కేశంపేట పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం చేపడుతున్న భూసేకరణ వివరాలను తెలుసుకునేందుకు రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పాదయాత్ర చేపట్టిన నేపథ్యంలో ఏలాంటి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండేందుకు వారిని కేశంపేట మండలం ఎక్లాసఖాన్ పేట గ్రామంలోని తమ సొంత నివాసంలో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పచ్చటి పంట పొలాలను ఫార్మాసిటీ పేరుతో ప్రభుత్వం దోచుకునేందుకు ప్రయత్నించడాన్ని నిరసిస్తూ రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

# ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

**కోరుట్ల :** దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీం కోర్టు ఆగస్టు ఫస్ట్ న ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై ఇచ్చిన సంచలనాత్మక తీర్పును గౌరవిస్తూ తెలంగాణ అసెంబ్లీ నిండు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రిని కోరారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిస్సీ ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు చేస్తున్న నిరసనలో భాగంగా అంబేద్కర్ మాదిగ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ ఆద్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అన్ని ప్రభుత్వ రంగాలతో పాటు డిఎస్సీ లో సైతం వర్గీకరణ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలని బుధవారం ఇవ్వనున్న డిఎస్సీ నియామకపు పత్రాలలో ఎస్సీ లకు సంబంధించిన 15 శాతం నియామకాలను అపివేయాలని వర్గీకరణ చేశాకే ఇవ్వాలని కోరారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ కులాల న్యాయ బద్దమైన పోరాటంలో విఘాతం కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని

# ఏఎంసీకి మోక్షం కలిగేనా ?

-మొదటిపేజీ తరువాయి

ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయంపై దృష్టి పెట్టి రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించింది.

మార్కెట్ ఆదాయానికి అనుగుణంగా మద్దులపల్లి మార్కెట్‌కు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ హోదా ఇవ్వాల్సి ఉంటుంది. మార్కెట్ ఏర్పడి ఆరేండ్లు పూర్తి కావస్తున్నప్పటికీ ఇంతవరకు ఏ హోదా దక్కకపోవడం గమనార్హం. అయితే గతంలో సూపర్‌వైజర్ స్థాయి అధికారి మాత్రమే ఇన్‌చార్జిగా ఉన్నారు. తర్వాత సెక్రటరీ నియమితులయ్యారు. ప్రస్తుతం సదరు అధికారి అసిస్టెంట్ సెక్రటరీగా ఉద్యోగోన్నతి పొందారు. ఏదేమైనా సుమారు ఏటా రూ.2 కోట్ల టర్నోవర్ కలిగిన మార్కెట్‌కు రావాల్సిన హోదా నేటికీ దక్కలేదనే చెప్పాలి.

కోల్డ్ స్టోరేజీలు ఉన్నా.. ఆదాయం సున్నా..

సాధారణంగా మార్కెట్ క్రయవిక్రయాల్లో ఎక్కువ మొత్తం ఆదాయం మిర్చి పంట లావాదేవీల ద్వారానే సమకూరుతుంది. ప్రధానంగా అన్ని పంట ఉత్పత్తుల కంటే మిర్చి పంటకు భారీ ధర ఉండడమే కారణం. టర్నోవర్‌లో వందకు ఒక్క శాతం మార్కెట్‌కు ఖరీదుదారులు సెస్ చెల్లిస్తారు. అయితే మార్కెట్ పరిధిలో జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు, కోల్డ్ స్టోరేజీలు ఉంటే వాటి ఆదాయం అదే మార్కెట్ ఖజానాకు చేరాల్సి ఉంటుంది. కానీ.. అందుకు విరుద్ధంగా ఆరేళ్ల నుంచి ఖరీదుదారులు ఖమ్మం ఏఎంసీలోనే సెస్ కడుతున్నారు. ప్రస్తుతం మద్దులపల్లి మార్కెట్ పరిధిలో ఏడు కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయి.

వీటి నిల్వ సామర్థ్యం దాదాపు 7 లక్షల నుంచి 8 లక్షల బస్తాలు ఉంటుంది. ఏటా కోల్డ్ స్టోరేజీల వద్ద జరిగే టర్నోవర్ ద్వారానే మార్కెట్‌కు ఇంచుమించు రూ.2 కోట్ల ఆదాయం రావాల్సి ఉంది. అయితే మద్దులపల్లి మార్కెట్‌కు కనీసం ప్లాట్‌ఫాం సైతం లేకపోవడంతో మిర్చి బస్తాల శాంపిళ్లను ఖమ్మం మార్కెట్‌కు రైతులు తీసుకెళ్తున్నారు. దీంతో మద్దులపల్లి మార్కెట్ పరిధిలోని కోల్డ్ స్టోరేజీల పర్యవేక్షణ సైతం ఖమ్మం ఏఎంసీ అధికారుల చూస్తుండడంతో ఆటోమేటిక్‌గా ఆదాయం ఖమ్మం ఏఎంసీ ఖజానాకు వెళ్తున్నది. దీంతో ఏటా సుమారు రూ.2 కోట్ల ఆదాయం మద్దులపల్లి మార్కెట్ నష్టపోవాల్సిన పరిస్థితి అనివార్యమైంది.

నేడు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ రెండో పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఈ నెల 10వ తేదీ గురువారం జరుగనున్నది. సాయంత్రం 4 గంటలకు మార్కెట్ ఆవరణలో నూతన చైర్మన్ బైరు హరినాథబాబు ఆధ్వర్యంలో పాలక మండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయం, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోపాటు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పూర్తి చేశారు. అయితే ఈ కార్యక్రమం వేదికగా మద్దులపల్లి మార్కెట్‌కు సంబంధించిన మార్కెట్ నిర్మాణం, హోదా తదితర సమస్యలకు మంత్రులు శాశ్వత పరిష్కారం చూపుతారా.. లేదా.. అనేది వేచి చూడాలి.

# డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్ కు ప్రణాళికలు రూపొందించాలి.

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఒకటవ డివిజన్ లో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**




**పాలేరు అక్టోబర్ 9 ప్రజా జ్యోతి :** డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్ కు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పర్యటించి ఒకటవ డివిజన్ టి.ఎన్.జి.ఓస్. కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 15 లక్షల రూపాయలతో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు లతో కలిసి శంకుస్థాపన చేశారు.డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రణాళికలు, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ప్రణాళికలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు సంబంధిత అంశాల వివరాలను మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వద్ద ఒకే చోట పెద్ద ఎత్తున చెత్త డంప్ చేయడం వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, చెత్తను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరు సేకరణపై మున్సిపల్ సిబ్బందికి శిక్షణ అందించాలని, ప్రజలలో కూడా అవగాహన కల్పించాలని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద వేసిన చెత్త డిస్పోజ్ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు కూడా రోడ్డు సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఒకటవ డివిజన్ లో డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్, అంతర్గత రోడ్లకు ప్రభుత్వం కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో కూడిన రోడ్లు, అగ్రిమెంట్ సమయంలోగా వేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, ఖమ్మం ఆర్డీఓ గణేష్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి









**కల్లూరు అక్టోబర్ 09(ప్రజా జ్యోతి) :** పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం కల్లూరు పట్టణ ఆర్య సంఘం నాయకులు చలువాది నగేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగిలేటి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని,ప్రజల కోరికలు నెరవేరాలని,వ్యాపార అభివృద్ధి సమృద్ధిగా జరిగి రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు.అనంతరం కమిటీ సభ్యులు మంత్రి పొంగిలేటిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,విగ్రహ దాత మోటమర్రి ప్రభాకర్ రావు,అనుమోలు శ్రీనివాసరావు, చారుగుండ్ల అచ్యుతరావు,ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్,రాచమళ్ళ నాగేశ్వరరావు, దారా సురేష్,పసుమర్తి రాంబాబు, దోసపాటి కృష్ణార్జునరావ్,గుర్రం పూర్ణచంద్రరావు,కాటేపల్లి రజిని, మోటమర్రి వేణు,మోటమర్రి శ్రీనివాసరావు,చారుగుండ్ల సందీప్,గుర్రం పెద్ద శ్రీనివాసరావు గుర్రం గోవర్ధన్,మందూరు నాగేంద్రబాబు,కమిటీ సభ్యులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.